| 35. | Sakshi Family | 16 October 2009 |
|---|---|---|

# పిల్లలకు నచ్చే సినిమాలు...



చిల్డ్రన్! మీరు మూవీస్ చూస్తుంటారు కదా. ఆ సినిమాలలో హీరోలు, విలన్స్ ఫైట్ చేసుకోవడం అవీ బాగుంటాయి కదా. మీకు తెలుసా? పిల్లల కోసమే కొంత మంది ప్రత్యేకంగా సినిమాలు తీస్తారని. వాటిని చిల్డ్రన్స్ ఫిలింస్‌గా ప్రదర్శిస్తుంటారు కూడా. అలాంటి చిల్డ్రన్స్ ఫిలింస్ ఎక్కడైనా ప్రదర్శిస్తుంటే తప్పకుండా వెళ్లి చూడండే. ఢిల్లీలో అక్టోబర్ 27 నుంచి 31 వరకూ ఇండియా హాబిటాట్ సెంటర్‌లో మీ కోసమే ఒక స్పెషల్ ఫిలిం ఫెస్టివల్ జరుగుతోంది తెలుసా? జంతువుల్ని, పర్యావరణాన్ని మనం కాపాడుకోవాలని పిల్లలందరికీ తెలియజేయడానికి సిఎమ్ఎస్ అనే సంస్థ వాతావరణ్ పేరుతో ఒక స్పెషల్ ఫిలిం ఫెస్టివల్‌ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఫెస్టివల్‌కి మన ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు సినిమాలు సెలెక్ట్ అయ్యాయి కూడా. ఎ గార్డెన్ డ్రీమ్, ఫ్యూయల్ డ్యూయల్, ద ఫార్మర్ అండ్ హిజ్ గోట్. ఈ మూడు సినిమాల కథలేంటో చూద్దామా?




## ఎ గార్డెన్ డ్రీమ్

ఒకప్పుడు పిల్లలకు స్కూల్స్‌లో పరిశుభ్రత గురించి బాగా చెప్పేవారు. కాని ఈ రోజుల్లో పిల్లలకు పనులు ఎక్కువైపోతున్నాయి. ఈ పనుల్లో పడి పరిశుభ్రత గురించి పిల్లలు పట్టించుకోవడం లేదు. ఆ విషయాన్ని చెబుతూ తీసిన సినిమా 'ఎ గార్డెన్ డ్రీమ్.' మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎన్ని లాభాలు ఉంటాయో ఈ సినిమాలో చాలా చక్కగా చెప్పారు.

## ఫ్యూయల్ డ్యూయల్

మనమంతా ఇంధనాన్ని (ఫ్యూయల్) ఎలా వేస్ట్ చేస్తున్నామో చెబుతూ తీసిన యానిమేటెడ్ మూవీ - ఫ్యూయల్ డ్యూయల్. మనం ఇష్టం వచ్చినట్టు ఫ్యూయల్ వాడేస్తున్నాం. కొన్నాళ్లకు భూమి మీద అసలు ఇంధనం దొరకని పరిస్థితులు కూడా రావచ్చట. అప్పుడు మళ్లీ మనం ఎడ్లబండ్ల మీద, తోపుడు బండ్ల మీద ప్రయాణించాల్సి వస్తుందని హెచ్చరించే యానిమేషన్ సినిమా ఇది.







## ద ఫార్మర్ అండ్ హిస్ గోట్

జంతుబలులను తీవ్రమైన నేరంగా పరిగణిస్తూ, నోరులేని జంతువులని ఎలా రక్షించుకోవాలో తెలియ చెప్పే సినిమా ఇది. గ్లోబలైజేషన్, ఆధునిక జీవనంలో కూడ మూఢనమ్మకాల వల్ల అమాయక జంతువులు ఎలా బలవుతున్నాయో ఈ యానిమేటెడ్ మూవీ చక్కగా వివరిస్తుంది.

మన రాష్ట్రం నుంచి వచ్చిన ఈ మూడు సినిమాలతో పాటు సిఎమ్ఎస్ వాతావరణ్‌లో మొత్తం 106 సినిమాలు ప్రదర్శిస్తారు. వాటిలో ఇండియా నుంచి 73, విదేశాల నుంచి 33 సినిమాలు వచ్చాయి. ఇవన్నీ వాతావరణాన్ని పరిరక్షించుకునే మూవీస్ కావడం, అన్నీ పిల్లలను నవ్వించేవి మాత్రమే కాదు, మంచి సందేశాన్ని కూడా అందిస్తాయి.